# 15

## మతశాఖ కాని క్రైస్తవ్యం:

# బైబిల్లో "బాప్తిస్మమిచ్చు"

"బాప్తిస్మమిచ్చు" (baptize) అనేది మన ప్రభువు ఉపయోగించిన గ్రీకు పదానికి తర్జుమా కాదనియు – అది కేవలం అవసరమైన హంగులు దిద్దడంతో తెలుగు భాషలోనికి తెచ్చుకోబడిన పదమేనని మన పరిశీలనలో నేర్చుకున్నాం. తెలివిగల ఈ ప్రపంచపు పాండిత్యం – ఎందుకు ఈ పదాన్ని యిలా చేసిందో దేవునికే తెలియాలి. ఈ పదాన్ని గూర్చిన జ్ఞాన లోపంవలన ఈ పరిశీలనలో దానిని తర్జుమా చేయకుండ నిశ్చయంగా విడిచిపెట్టలేదు. (ఈ పాండిత్యం దానిని తర్జుమా చేసింది.)

లేఖనాలను తొలిగా చేసిన ఆంగ్ల తర్జుమాలో ఆ పదాన్ని తర్జుమా చేయడంలో లోపం జరిగిందని కథ చెప్పగా వినడం రమ్యంగా ఉండవచ్చు. ఈ గ్రీకు పదానికి (ఆంగ్లో – సాక్షన్) తెలుగు పదం ఎందుకు యివ్వకూడదు? మానవ హృదయ రహస్యాలు తెలుపబడినప్పుడు – అందరి హృదయాలను ఎరిగి ఆయనచే "గోడమీద" వారి కార్యాలకు కారణాలు వ్రాయబడినప్పుడు – లోకంలోని మతశాఖల విధానాన్ని కాపాడడానికి గ్రీకు – ఇంగ్లీషు (గ్రీకు – తెలుగు) పదాన్ని మనమీద భారంగా ఉంచారన్న విషయాన్ని మనం కనుగొంటాం – ఇలా నేను తలంచుతున్నా. అయితే దీన్ని గూర్చి ఆలోచించు: ఈ పదానికి తర్జుమాయే జరిగియుండినట్టయితే, మనం యిలా చదువుతాం,

> నమ్మి (నీట) ముంచబడిన, ముంచివేయు, మునిగిపోవు లేక కబళింపబడియున్నవాడు రక్షింపబడును.
>
> నీవు తడవుచేయుట ఎందుకు? లేచి ముంచబడి, మునిగిపోయి, నీ పాపములను కడిగివేసికొనుము.
>
> కాబట్టి మీరు వెళ్లి, సమస్త జనులను శిష్యులనుగా చేయుడి. తండ్రియొక్కయు … నామమున, నీట ముంచుతూ. మునుగునట్టు చేయుచు …
>
> మారుమనస్సుపొంది, పాపక్షమాపణ నిమిత్తము … యేసుక్రీస్తు నామమున ముంచబడుడి, మునిగిపోవుడి, నీటిచే కప్పబడుడి …

బాప్తిస్మానికి ప్రతిగా, "చిలకరింపు" లేక "పోయు" అనేవాటిని సిద్ధాంతాలుగా చేసిన దానికి యిది ఎంతటి కనువిప్పో! వాటికి నిలువ చోటు యిక ఎక్కడ ఉంటుంది? ఆ మాటను తర్జుమా చేయనిది యిందుకేనా? "చిలకరింపును," "పోయుటను" అనుసరించే – లోకంలో ప్రసిద్ధిగాంచినవారినీ, వారి తప్పుడు సిద్ధాంతాలనూ – ఆచరణలో

ఆదుకోడానికేనా యిలా చేసింది? యథార్థ హృదయాలను బదులు చెప్పమను. (యథార్థ హృదయాలు దీనికి బదులు చెప్పాలి.)

ఏదియెలాగున్నా, దేవుడు నరులకంటే మహా జ్ఞాన సంపూర్ణుడు. ప్రతి తరంలోను ఆయన వారిని ఎంతగానో అధిగమించి కార్యం జరిగిస్తున్నాడు. ఆయన వారిని ప్రతి యుద్ధంలోను ఓడించుతున్నాడు. మన రక్షకుడు ఉపయోగించిన ఈ పదానికి వారు రుజు బుద్ధిగల లేక నమ్మకముగల తర్జుమాను యివ్వడంలో తప్పిపోయినా, చదివిన వాడెవడైనా గ్రహించగలుగునట్లుగా, దాని భావాన్ని స్పష్టపరచడంలో దేవుడు తప్పిపోలేదు. మన ప్రభువు యొక్క రక్తము వద్దకు నడిపించడంలో ఆ ఒక్క పదం యొక్క భావం మీదనే ఆధారపడకుండేలా చేసిన దేవునికి స్తోత్రములు. యేసు ద్వారా ఈ జీవితం యొక్క రహదారి పలు విధాలుగా తేటపరచబడింది – అందునుబట్టి జనులు నిరుత్తరులై నిలిచియుంటారు. మనం నిజంగా తెలిసికోగోరినట్టయితే, ఆయన చిత్తాన్ని మనం ఎరుగవచ్చు.

ఇప్పుడు, baptize (“బాప్తిస్మమిచ్చు” – పొందు) అనే తెనిగించబడింది. (ఆంగ్లీకరించ బడినది) గ్రీకు పదం అని మనకు తెలియలేదనుకో. మనం గ్రీకు భాషను గురించి ఎన్నడూ వినలేదు, ప్రభువైన యేసు మాట్లాడింది (ఇంగ్లీషు) తెలుగేననుకుందాం. ఆ పదం యొక్క అర్థాన్ని నేర్చుకుని, బాప్తిస్మం పొందడమంటే ఏమి చేయాలో మనం ఎరుగగలమా? (ఇంగ్లీషు) తెలుగు క్రొత్త నిబంధన ఒకడు తీసికొని, తన విధేయతను నిశ్చయం చేసికొనగలడా? తప్పకుండ. బాప్తిస్మమివ్వడానికి పరలోకం తరుపున పంపబడినవాడు బాప్తిస్మమిచ్చే (యిచ్చిన) ఏ ఒక్క వ్యక్తి కంటెను ఎక్కువ మందికి బాప్తిస్మమిచ్చినవాడు యోహాను అయ్యుంటాడని చెప్పవచ్చు. తొలిగా బాప్తిస్మం పొందిన వందలకొలది మంది చారిత్రాత్మకమైన యొర్దాను నదిలోనే పొందారు. నిజంగానే అనేకమంది జనులు, “తమ పాపములు ఒప్పుకొనుచు, యొర్దాను నదిలో అతనిచేత బాప్తిస్మము పొందుచుండిరి” (మత్తయి 3:6). అంతేగాక, “ఆ దినములలో యేసు గలిలయలోని నజరేతునుండి వచ్చి యొర్దానులో యోహానుచేత బాప్తిస్మముపొందెను. వెంటనే ఆయన నీళ్లలోనుండి ఒడ్డునకు వచ్చుచుండగా ఆకాశము చీల్చబడుటయు, పరిశుద్ధాత్మ పావురమువలె తనమీదికి దిగి వచ్చుటయు చూచెను” (మార్కు 1:9, 10) అని కూడా మనం చదువుతాం [*eis;* లోనికి]. నిస్సందేహంగా తొలి బాప్తిస్మం “నదిలో” యివ్వబడింది; ప్రజలు నది (*eis*) లోనికి బాప్తిస్మం పొందారు. యేసు నీళ్లలోనుండి ఒడ్డునకు వచ్చాడు. ఈ వాస్తవాలు – “చిలకరింపుకు,” “పోయడానికి” లేక నీట “ముంచడానికి” దేనికి అనుగుణంగా ఉన్నాయో యథార్థ హృదయాలే తీర్మానం చేయవచ్చు. అది ఏదైయుండవచ్చో తీర్మానించుకోమని దేవుడు నీకు పిలుపునిస్తున్నాడు. నీవు ఆయనకు ఎలా లోబడాలో, దేవుడు నీకొరకు చిత్రాలను గీచియుంచాడు.

మరొక ఉదాహరణను ఆలోచించుదాం:

> అందుకు ఫిలిప్పు నోరు తెరచి, ఆ లేఖనమును అనుసరించి అతనికి యేసునుగూర్చిన సువార్త ప్రకటించెను. వారు త్రోవలో వెళ్లుచుండగా నీళ్లున్న యొక చోటికి వచ్చినప్పుడు నపుంసకుడు – ఇదిగో నీళ్లు; నాకు బాప్తిస్మమిచ్చుటకు ఆటంకమేమని అడిగి రథము

> నిలుపుమని ఆజ్ఞాపించెను. ఫిలిప్పు నపుంసకుడు ఇద్దరును నీళ్లలోనికి దిగిరి. అంతట ఫిలిప్పు అతనికి బాప్తిస్మ మిచ్చెను (అపొ. 8:35-38).

ఇద్దరు మనుష్యులు అరణ్య మార్గంలో పయనిస్తున్న సంఘటన యిది. అక్కడ ఏమి జరుగుతుందో మనకు కన్పించకుండ అడ్డం వచ్చే జనుల గుంపు ఏదీ లేదు. సువార్తికుడు తన పనిలో చాల తీవ్రంగా ఉన్నాడు. అతడు తనతో ఉన్నవానికి ప్రభువైన యేసును గూర్చి ప్రకటించడంలో పని కలిగియున్నాడు. వారు తమ మార్గంలో కొనసాగుతుండగా – ప్రకటించుతున్నవాడు కాదు సుమీ – ప్రకటింపబడుతున్నవాడు – నీళ్లున్న చోటును కనుగొన్నాడు, ఆకస్మికంగా జరిగినట్లు కన్పించిన విధానంలో – అతడు సువార్తికుని ఆపి, నీటివైపు అతని దృష్టిని మరల్చాడు – బాప్తిస్మం పొందడానికి అతనికి ఆటంకం ఏముందో కనుగొన్నాడు రథం నిలిపివేయబడింది. వారిద్దరు రథంలోనుండి బయటికి వచ్చి – "నీళ్లలోనికి దిగిరి." నపుంసకుడు బాప్తిస్మం పొందాడు. వారిద్దరు – ఫిలిప్పును నపుంసకుడును – "నీళ్లలోనుండి వెడలి" వచ్చారు. "చిలకరించడమో," "పోయడమో" లేదని తెలిసికొనడానికి ఈ పటాన్ని (చిత్రాన్ని) యథార్థ హృదయం ఎంతసేపు చూడాలి? పరిశుద్ధాత్మచే నడిపింపబడిన ఈ సంఘటనను తిలకించిన తరువాత, దేవుని చిత్తాన్నే జరిగించాలనే ఉద్దేశం కలిగిన హృదయం "చిలకరింపుతోనో" లేక "పోయుటతోనో" తృప్తి చెందుతుందా?

మనకు దేవుని పరిశుద్ధాత్మ ద్వారా యివ్వబడిన మరికొన్ని పటాలను యింకను పరిశీలించుకొంటూ పోదాం:

> క్రీస్తు యేసులోనికి బాప్తిస్మము పొందిన మనమందరము ఆయన మరణములోనికి బాప్తిస్మము పొందితిమని మీరెరుగరా? … మనము బాప్తిస్మమువలన మరణములో పాలుపొందుటకై ఆయనతో కూడా పాతిపెట్టబడితిమి (రోమా 6:3, 4).

> మీరు బాప్తిస్మమందు ఆయనతో కూడ పాతిపెట్టబడినవారై ఆయనను మృతులలో నుండి లేపిన దేవుని ప్రభావమందు విశ్వసించుట ద్వారా ఆయనతో కూడ లేచితిరి (కొలస్సీ. 2:12).

> మనస్సాక్షికి కల్మషము తోచకుండునట్లు ప్రోక్షింపబడిన హృదయములు గలవారమును, నిర్మలమైన ఉదకముతో స్నానముచేసిన శరీరములు గలవారమునైయుండి, విశ్వాస విషయములో సంపూర్ణ నిశ్చయత కలిగి, యథార్థమైన హృదయముతో మనము దేవుని సన్నిధానమునకు చేరుదము (హెబ్రీ. 10:22).

బాప్తిస్మమందు రోమా సంఘమంతయు "పాతిపెట్టబడినట్లు" పౌలు తెలిపాడు. కొలస్సయులు కూడా బాప్తిస్మమందు "పాతిపెట్టబడినట్లు" అతడు చెప్పాడు. రోమీయులకు వ్రాసిన ఈ లేఖన భాగంలో, "ముంచడంచేత బాప్తిస్మమిచ్చే ప్రాచీన పద్ధతి"ని పౌలు సూచించినట్లు మెథడిష్టు సంఘ స్థాపకుడైన జాన్ వెస్లీ అన్నాడు. బాప్తిస్మాన్ని స్నానముగా హెబ్రీ పత్రిక యొక్క రచయిత చిత్రించాడు.

క్రొత్త నిబంధన బాప్తిస్మంతో సంబంధం కలిగియున్న కొన్ని వాస్తవాలను శ్రద్ధగా

ఆలోచన చేస్తూ రివ్యూ చేద్దాం:

1. తొలిగా బాప్తిస్మమనేది నదిలో జరిగింది.
2. ప్రభువైన యేసు యొర్దాను నదిలో బాప్తిస్మం పొందాడు.
3. బాప్తిస్మం పొందిన తరువాత యేసు నీళ్లలోనుండి బయటికి వచ్చాడు.
4. ఫిలిప్పును, నపుంసకుడును – యిద్దరు నీళ్లలోనికి దిగారు.
5. నీళ్లలో ఉండగా నపుంసకుడు బాప్తిస్మం పొందాడు.
6. బాప్తిస్మం తరువాత ఫిలిప్పును నపుంసకుడును – యిద్దరు నీళ్లలోనుండి ఒడ్డునకు వచ్చారు.
7. రోములోని సంఘమంతా, కొలస్సీలోని స్థానిక సంఘం కూడా తనతో పాటు – బాప్తిస్మమందు నీటిచే పాతిపెట్టబడ్డారని పౌలు చెప్పాడు.
8. నిర్మలమైన ఉదకముతో (నీటితో) తమ శరీరాలు స్నానం చేయబడినట్టు హెబ్రీ సహోదరులందరు చెప్పబడ్డారు.

అతడు గ్రీకువాడో – గ్రీకువాడు కాడో, క్రొత్త నిబంధన సువార్తికులును ఉపదేశకులును ప్రజలకు బాప్తిస్మమిచ్చినప్పుడు వారు ఏమి చేశారో ఏ యథార్థ హృదయుడును చూడకుండ ఉండలేడు. పదమూడు వందల సంవత్సరాలు – నీట ముంచడమనేది సార్వత్రికమైన ఆచరణగా ఉందన్న వాస్తవాన్ని జ్ఞాపకముంచుకో; బాప్తిస్మానికి వేరే ఏదైనా నిరాకరించబడింది. వెయ్యేండ్లకు పైబడిన కాలమంతటిలో బాప్తిస్మం యొక్క కార్యం (యాక్షన్) మీద క్రైస్తవ లోకమంతా ఏకమైయుండినందున, దాని ఆచరణ మార్పుకు ఎవరో బాధ్యులైయుండి తీరాలి. వెయ్యి సంవత్సరాల పాటు లోకమంతా ఆ పదం యొక్క భావాన్ని ఏకంగా లేక నిశ్చయంగా చూడకపోలేదు. ఈ ఆజ్ఞకు లోబడే విషయంలో దైవ ప్రేరేపితులగు మనుష్యులు నిశ్చయంగా నడిపింపబడ్డారు. గనుక, ఈ విషయాన్ని నేను యథార్థవంతులకు విడిచిపెడుతున్నాను. చర్చింపబడిన ఈ ప్రశ్న మీద మనమందరం ఏకమైయుందుము గాక. విశ్వాసులందరు ఏకమై యుండాలనే విషయమై ప్రభువైన యేసు ప్రార్థించాడు, పరిశుద్ధాత్మ దీనికి అనుకూలంగా వాదిస్తున్నాడు; అపొస్తలుల కాలంనాటి ఉపదేశమంతా దీనినే అవసరతగా కోరింది. ప్రభువైన యేసుకొరకైనా, మనం సత్యాన్ని పరిశీలించి దాని నంగీకరింతుమా?